తెలుగు స్త్రీల చరిత్ర

శ్రీ రుక్మిణీ నాథ్

వేసంకాలం సెలవలిచ్చేదాకా నేను ఊరు ఊరంతా సర్వేచేశాను. కిష్టావారికిష్టాహారం వేస్తారు. చాపలబుట్ట కింద పెట్టి కిష్టా కిష్టా అంటూ పలైద, మహనీచుకంపు, అరుస్తూంటే - గద్దలు వాలి తన్నుకుపోతై. చాలామందికి కిష్టావారికి హారం ధర్మానికి వేయిస్తారు. నేను గూడా వోటి రెండుసార్లు వేయించాను. ప్రద్దానికి టమటమా వేస్తారు. చచ్చిపోయినప్పుడు టమకు వేరు. అదివొంటి వొంటిదెబ్బ. ఫలిరోజులప్పుడు గంగిరెడ్డి వాళ్లు వొస్తారు. సన్నాయా డోలూ వొక్కడే నాయిస్తాడు. శానామంది ఆణవాళ్లు పత్తిబత్తులూ, బియ్యమూ గంగిరెద్దుకు పెట్టి, గంగిరెద్దువాడికి బట్టలు గూడా ఇస్తారు. బుడబుక్కలవాడికిమల్లే గంగిరెద్దుగూడా బట్టలు కప్పుకుని యింకో ఇంటికి వెళుతుంది.

మిఠాయికొట్లు చాలా వున్నై. లడ్డులూ పకోడీలూ బాగా చేస్తారు. తలనూనెలు కాస్తారు. ఈఊరు ఉత్త తిక్కఊరు. వీళ్ళులా నిద్రపోతున్నట్టుంటై. పర్రలా చచ్చిపోయినగేదెచర్మంలా ఎగుడుదిగుడుగా మెలితిరిగి వుంటై. యిల్లా నేల కౌనుకుని వుంటై. మనుష్యులా ప్రద్దానికీ పోట్లాడుతారు. వుత్త అరుపులు. పొద్దుటిపూటా, సాయంత్రం పూటా బజార్లో శానా వింతలు జరుగుతై. నాకు ఇరవన్నీ కొట్టినపిళ్లు. అయ్యంకివారి హాలుదగ్గిరా, కనికొమ్మారి గుడిదగ్గిరా, కుండు చుట్టూతా, కోర్టులు దగ్గిరా జనం బిలబిలలాడుతూంటారు. పెరుగు అమ్మడానికంటూ వోరస్తా వుంది. పొద్దున్నే అక్కడికి పోతే బాబయ్యో, ఏంబాగుంటుందనీ, వో సినీమా తియ్యొచ్చు.

యే దవా, యీమందు, ఫేట్ మే, పొట్టలో, నాక్ మే, చెవిలో, కాన్ మే, ముక్కులో దర్దైపై, నొప్పులుకు, దవాపై, మందు, ఏదవా యేమందు, బడాబడా యోగీశ్వరులూ, కాన్పూర్ మే పర్వతాల్లో, బచ్చోంకా మూలికలను తెచ్చి, గరీబోంకా బీదవాళ్లకు తీక్ తీక్ పైసాకో అణా అర్థణాకు దియేజాతేహై - ఇచ్చేస్తున్నారు అంటూ రెండు భాషలూ కావాలని అరుస్తూ కొందరు మందు లమ్ముతారు. యింకాయేవూల్లోనూ యీచిత్రం చూళ్లేదుగానీ, నాటకాల్లో ఫ్లోకాలూ పద్యాలూ తరవాత్తరవాత యీమందులమ్మే పంఫిణీమీద పాడేవాళ్లు. ఒక్కటి చెబ్తానబ్బాయ్-ఫీట్సు చెయ్యకపోతే, తెలుగుదేశంలో అన్నం పుట్టదనుకో. తపింది తపింది బులిమామయ్యా, తూపాకి బారుతప్పిం-దీబులిమామయ్య అంటూ పాడుతూ, పామును తీసుకొచ్చి, డోలు కొడుతూ గారడీచేస్తారు. చివరికి గారడీవాడు డబ్బివ్వకుండా పోయినవాళ్లని 'నోట్లోదుమ్ము' అంటూ తిడతాడు. డోలు కొడతాడు.

సాయంత్రం దుమ్ముకొడుతూన్నా ఆరోడ్లమీదే నిలబడి చాలామంది కబుర్లు చెప్పుకుంటారు. కుండుచుట్టూతా కూచ్చుని, దుమ్ముల్లోనే కబుర్లు చెప్పుకుంటారు. ప్లీడర్లు నల్లకోట్లు తొడుక్కుంటారు. పోస్టాఫీసుల్లో కానీ కార్డులు అమ్ముతారు. వుత్తరాలబ్బాయి మజ్ఞాన్నం వుత్తరాలిస్తాడు.

సూదులూ చెక్కబంసులూ ఆణవాళ్లు యింటింటికీ తిరిగి అమ్ముతారు. తాటాకు బుట్టలు అమ్ముకుంటూ పాటలుపాడుతూ ఊళ్లుకొస్తారు. ముప్టికేయించుకుని, బుట్టకావాలా అని అడిగి, మల్లీయిన్ని బియ్యానికి అమ్ముతారు. ఎవరూ ఆలికిడి లేకపోతే యింటో దూరి ఎత్తుకుపోతారు. కొందరు గరుడస్తంభం చేతపట్టుకుని. జాగంటకొడుతూ "వెంధుకైతే వుంచీనావో బ్రంధికానలో రహమయ్యాతండీ, వెంధుకైతే" అంటూ బిగ్గిరిగాపాడుకుంటూ బిచ్చానికి వొస్తారు. సెమిలివిసినికర్రపుచ్చుకుంటూరు వీళ్లు. మనం జబాబుచెప్పేప్పుడు జాగంట వాయిస్తారు. వాళ్లు డబ్బడిగేటప్పుడు గంటవాయించరు. ఈఖోరుపడలేక కాస్లు యిస్తారు జనం. బైరాగులు. వస్తారు. అంతాదొంగలు. సుల్తానగరం బైరాగులు. బోగంవాళ్లు మేళాలకు 'మేరే మేలా బులాలో, మదీనామూతే' అంటూ తురకపాటలు పాడుతారు. ఎల్లాగైనా బోగంవాళ్ల తీరేవేరు. పొగలు బావుండరుగానీ...కొందరు పులివేషాలు వేస్తారు. మనవాళ్లూ వేస్తారు. కర్రలమీద ఎక్కి పెద్ద పులిలాగా అల్లరిచేస్తారు. నాకీ పులివేషం ఇష్టం. నేనూ వేసుకుంటానని, మనవీధిలో నాలుగిళ్లూ తిరిగొస్తానని రంగేయించమనీ మాతాతయ్యను అడిగానుగానీ, తాతయ్య నామాటవినేవాడుకాడు. అమ్మమ్మతో చెప్పి, పులివేషం వేయించమని ఏడ్చాను. పాపం, పసిపెభవ ఏడుస్తున్నాడు పులివేషం వేయించ రాదుటండీ, అంటూ మాతాతయ్యకు సిఫార్సుగూడా చేసింది. తాతయ్యనవ్వి, వీధూది బొగ్గు, పసుపూ చెట్ల కొమ్మలూ ఆకులల్లే నావొళ్లంతా పూసి, యింట్లోనే తిరగమన్నాడు. బైటికిపోనీలేదు. ఇవాళ ఆవిషయం తలుచుకుంటే నవ్వొస్తుంది. ఏడుపూవేస్తుంది. పనీపాటాతేకుండా తిరిగితే ఎన్నెన్ని పిచ్చిపనులుచేస్తాం. అందుకనే మనిషిని భగవంతుడు తప్పోవొప్పో చెయ్యడం, దిద్దుకోటంతో వుంచుతాడు. ఫరాఖత్తుగా తిరగడం మొదలెడితే-నాలాగానే తయారౌతారు. పసితనంలో పైవాళ్లు శ్రద్ధతీసుకోకపోతేనూ, వయస్సులో భార్య మెడకు గుదిబండ కాకపోతేనూ మామూలు మానవుడు ఎందుకూ పనికిరాడు!

దీపావళికి తోటాలలో కాల్చుకుంటూ లడాయిచేస్తారు. ఈ దీపావళి పండగంత పిచ్చిపండగ మరోటిలేదు. పూర్వకాలంలో ప్రజల్లో సమరోత్సాహం చచ్చిపోకుండా వుండాలని పూర్వులు ఏర్పాటు చేసివుంటారు. కానీ, రూపాయిల్ని ధనసంపాళి చెయ్యడంలో దీన్నిమించింది లేదు.

హరికథ చెప్పడానికి మానాన్నగూడా యీవూరు వొచ్చాడు. చిట్టచివరికి హరికథ చెప్పించే ఆయనొచ్చి, బాబూ, కత ఆపేప్పుడు దీపాలు తగ్గించండి అని చెప్పి వెళ్లిపోయాట్ట. నాన్న చూస్తూచూస్తూ దీపాలార్పడం దేనికని, పందిరికీ స్తంభాలకూ తెల్లగుడ్డ కథ చెప్పాట్ట. పదిరూపాయలు ఇచ్చారు!

నా కీవూళ్లో స్నేహితులు దొరికేరు. సాంబయ్యా, రామాంజం, గురవయ్యా, రాగవులూ. రాగవులుగాడు మపాలావడలు అమ్మడంలోనూ బెచ్చాలు ఆట్టంలోనూ ఘట్టు. బెచ్చాలు ఆట్టం నేను వీడిదగ్గిరే నేర్చుకున్నాను. ఆటలో పసలేదు. సాంబయ్య జంగాలబిల్లాడు. పొద్దున్నే చద్దెన్నంమింగి, ఘూతంలాగా వీధూది పంచు మెత్తి వొచ్చేవాడు. వీడు ఎప్పుడూ కుట్టినసుడ సంచీల్లోకానీ, అర్థణా, బీడీలూ వేసుకొచ్చేవాడు. రామాంజం మహారాజు - వాడికేం కోమట్ల బ్బాయి. దుందుముక్కలాగా వుండేవాడు. తోటాలు కాలుస్తాననేవాడు. రెండు గల్లింతాలు చుక్కుకుంటే-ఆంటూ అనేవాడు. చల్ల పిండీ, సల్లరొట్టే, పుణుకులూ పెట్టేవాడు. ఎవర్నిపడితేవాళ్లను కొట్టానని లేచేవాడుగానీ, ఎవ్వర్నీ కొట్టేవాడుకాడు. సాంబయ్య 'ఎధవడబ్బా, అని తిడితే, వీడుఏడిశావోయ్ లేవోయ్ ముండా, డబ్బులేకపోతే, నువ్వే ఎదవ్వాతావు, మణికౌవులే అని కోప్పడేవాడు సరవయ్యకు టీగలూ కుచ్చిరుంపలూ ఇష్టం. రామాంజం నల్లగావున్నా, నవ్వేశోరూ చిన్నకళ్లూనూ. తెగ తినేవాడు. ఆముదంమాత్రం పుచ్చుకునే వాడుకాడు.

శివగంగలో ఉత్సవాలు జరుగుతై. జనంఇసకేస్తే రాలకుండా వొస్తారు. అల్లరికి కావలసినంత వీలు. శానామంది ఆణవాళ్లను రాచకు తిరగడానికి వొస్తారు. నేను చూస్తున్నానుగా, దేవుడి తిరణాళ్లకు వొచ్చే మూకంతా దొంగతనాలకూ ఆణవాళ్లకు మొహం వాచివొస్తుంది. ఈదేవుణ్ణి వోమూలపడేస్తే ప్రజ బాసపడుతుంది. అంతగా తిక్కఉన్నవాడు దేవుడుగుళ్లోకి అఘోరించుచ్చుగానీ.

ఇక్కడ వోమాట చెప్పాలి. గాంధీగారు ఎంత గొప్పవారో నేనూ విన్నాను. "ఆయన్ను ఆయన ఇష్టంలేందే ఎవ్వరూ పట్టుకోలేరనీ, మనిషి ఎదర కనబడుతూవున్నా, పట్టుకుంటే చేతికి తగలడనీ, బొంబాయి గవర్నరు సముద్రం వొడ్డున గాంధీగారిని కొట్టితే ఆయనకు తగల్లేదనీ విన్నాను. నేనానాయకుడు కత్తి ఎత్తి చంపబోతే ఆ కత్తి పుల్లెపూలచెండైందనీ" పెద్దలు చెప్పారు. అన్నీ వుత్తదనీ, ఆయన గొప్పవాడనీ, హరికథలు చెప్పకపోయినా రామభక్తుడనీ చెప్పారు. అంతటివాడు దేవాలయాల్లో మాలమాదిగల ప్రవేశంకోసం ఉపోషం ఎందుకున్నాడో తెలీదు. వెళ్లేవాళ్లనుగూడా గుళ్లో కెళ్లద్దనాలిగాని. రానివాళ్లనుకూడా గుళ్లోకి వెళ్లనీమంటం ఏమిటీ? గాంధీగారి ఊహ ఓటైపువుంటుంది. అంధరూ గుళ్లల్లో కెళ్లి కళ్మలు కళ్లారామాసి ఆరాళ్లనేబట్టలరాళ్లుగా మార్చకపోతారా అనేమో. తిరణాళ్ల చూచాకమాత్రం నేను గుళ్లంటే డోక్కున్నాను. కానీ, చిత్రం ఏమిటంటే, భగవంతుడు మనం ఏది వద్దనుకుంటామో అదే మనచేత చేయిస్తాడు. నేను పొట్టకోసం భగవద్గీతమీద సారకాయులు నరుకుతూ బతికాలిసొచ్చింది. ఖర్మ. లిపీ. నుదుటన్ రాసిన వ్రాలుకన్న కలదా నూరేళ్లు చింతించినన్.

కోటయకొండకు శివరాత్రీ, శ్రీరామనవమికి భద్రాద్రీ, నేను యీకారణంతోటే వెళ్లలేదు. శివగంగకి నేనూ సాంబయ్యా వెళ్లాము. ఏమిట్రా ఇవాళా అంటే 'గరుడ గుడ్డ' వేస్తా రన్నాడు. జాలాతోరణం, రతం, పారేటూ. రాజా ఏనుగుబుజాలమీద కూచుని ఊరేగుతాడు. రారాఅన్నాడు. జనం కిటకిటలాడుతారు మావీథిదగ్గిరగా జనం వెళ్తారు. అర్థరాత్రిగాని రాజా తిరిగిరాడు. శివగంగతిరునాళ్లల్లో నాకాలు మడతపడింది. కాలు మడతపడి నేను ఏడిశి ఘట్టుంటే సాంబయ్యవొచ్చి ఎదవా, దేబెమొహం వేసుకునుంచున్నా అంటూ తిట్టి నవ్వాడు. నేను స్నేహం అప్పటినుంచీ అతనితో మానేశాను.

వొలుకుల్లో పరాచకం ఆడేవాళ్లతో స్నేహం చేస్తామా? చెప్పండి.

నాచిన్నతనం అంతా ఇల్లాల్లాయిపదాలు పాడటంతోటే, అయ్యంకివారి హాల్లోనూ, బుట్టాయిపేటహాల్లోనూ, గట్లువదిలాక నాటకం చూస్తూంతోనూ, నాటకాలబ్బాయిలు మెరోలకు రంగువేసుకుంటూంటే సోడా బుల్లూ అవీ తెచ్చి ఇస్తూనూ గడిపాను.

వేసంకాలంసెలవు లిచ్చాక, మా ఊరు వెళ్లి మానాన్నను నన్ను వెంకటప్పడితో బల్లోకి పంపమన్నాను.

"పదమూడుపదహార్లు ఎంతా" అన్నాడు మానాన్న

"తెలీదు"

"పోనీ పంధొమ్మిది పదిహేళ్లు"

"ఉఁహుఁ!"

"హరికథలు చెబ్తా నేర్చుకో"

"నే చచ్చినా నేర్చుకోను!"

"అయితే అడుక్కుతినూ!"

"నువ్వే తిను" అన్నాను. మహా ఐతే కొడ్తాడు. దెబ్బలంటే నాకు భయంపోయింది. కాన్సీపు చిమచిమలాడుతుంది. అంతే.

మానాన్న కొట్టలేదు. ఆపూటకు ఊరుకుని, "వేమంచదువుతా?" అన్నాడు.

"అంటే"

"ఇత్యాహ అంటూ, అరవడం. సంభవామలకు పోడం"వద్దంటే ఏమంటాడో ఏనా ఎందుకూ రొస్టు అని మన్నాడు తాతయ్యగారి ఇంటికి బయలుదేరాను.

వేసంకాలం పల్లెటూళ్లు బావుంటై. పాలేరు అప్పణ్ణి బతిమాలితే కొడవలి తెస్తాడు. ముంజకాయలు కొట్టుకు తినచ్చు. చెరువులో మట్టితవ్వుతూంటే, మనం కూచ్చుని చూడచ్చు. ఇంకా అంతకుముందు జనంగూడా కోశాక మరీ బావుంటుంది. చేలన్నీ యాక కలాలల్లే. నడుస్తూంటే నత్తగుల్లలుపడి, విరిగి, నీళ్లుకారుతై. తుమ్మచెట్లుచూడ ముచ్చటగా వుంటై. నూరమ్మత్తయ్య ఈసారి నన్ను కొట్టలేదు. చాటుగా కాస్లూఅద్దణాలూ ఇచ్చేది. మజ్ఞాన్నం ఎవ్వరూ చూడకుండా పాలుతాగనిచ్చేది. పాపయ్యకు కబురు చేరెయ్యడం, ఆయన అన్నవి చెప్పటం, వాములకొల్లోకి అత్తయ్య రాత్రిపైలు కెళ్లేప్పుడు పాపయ్యను అక్కడికి కెళ్లమని చెప్పడం చేస్తే చాలు. ఏ పనైతేనేం, హాయిగా వుంటే అని నేను చేసేవాణ్ణి. ఇక్కడ ఉత్సవాలూ లేవు. తిరునాళ్లా లేదు. కుటుంబైమామయ్య ఉంచుకున్న కావుమ్మను చూచాను. అది వుత్త భేజీతుయుండ.

చక్కగా రెచికలూ అవీ కుడుతుంది. దానికో కొడుకు. ఎర్రగా వుంటాడు. పిల్లి కళ్లూవాడూ. ఎప్పుడో అది లేచివొచ్చిందిట ఆవూరు. తరువాత్తరువాత సంఘసంస్కరణకు పూనుకుంది. జగమ్మగారిపత్తెం, మైనరు పిచ్చయ్య, గాడినుయ్యి చెలమయ్యా, మా కుంటుంబైమామా చాలామంది ఉంచుకున్నట్టదాన్ని, మాఅత్తయ్య చెప్పింది. నేనుగూడా వోసారి అటు పోతుంటే అది పిలిచింది వెళ్లాను.

"ఏం అల్లుడా విశేషాలూ?" అంది.

విశేషాలు అంటే కబుర్లు. "ఏంలేవు!" అన్నాను.

"పెళ్లెప్పుడు చేసుకుంటూ?"

"నిన్నా?"

"ఛీ, పాడుపిల్లాడా?"

"అయితే వెళుకున్నాను."

"కూచో, వెళ్లేం పర్లుతోముతావా?"

"నీకేనా?"

"సుడ్డిసుర్రానికి, మీఅత్తయ్యకు"

నేను ఎన్నిసార్లు అత్తయ్య అనో అన్నానా, కావుమ్మ అనేదాకా నాకు గుర్తుకు రాలేదు. అత్తయ్య ఆణదిగదా; కిట్టయ్య సుబ్బయ్య అని మొగాళ్లను అన్నట్లు 'అత్తయ్య' ఏమిటీ, అత్తమ్మ అనాలిగానీ.

"మాఅత్తయ్యతో చెప్పనా"

"చెపుతో చెపుతో చిటిపాపా చెపితే నీముక్క చెక్కిస్తా, పందిలి మించీ పాకిస్తా, దూలంమించీ దూకిస్తా" కావుమ్మ ఆణపిల్లలపాట పాడుతోంది. ఏంబావుంది!

"సరేగానీ, నీపేరేమిటో, దేవుడూ"

"ఆఁ"

"మీకుటుంబైమామైని చాటుగా నేరస్తున్నానని చెబుతా?"

"చెబితే ఏమిస్తా?"

"ఏంకావాలీ?"

"మొపడూ పెళ్లాం ఆడ ఆడతానాతో?"

కావుమ్మ నవ్వింది "అంటే?" ...అంది ముక్కూ కళ్లూ ఎగరేస్తూ. కావుమ్మకు ఎర్ర రాళ్లముక్కపుడకలు. "ముద్దెట్టుకోడం, లక్కచిట్టిలో వంటచెయ్యడం.

కావుమ్మ పొట్టచెక్కలయ్యేట్టు నవ్వింది. "అలాగే" అంది.

"మరెప్పుడూ?"

"తలిచినప్పుడేనా తాతపెళ్లి!"

"మరీ"

"ఆనిక్క"

"ముద్దెట్టుకోనిస్తా?"

"ఊ"

కావమ్మని నేను అప్పుడే ముద్దెట్టుకున్నాను. అదోసరదా. పసిపిల్లల్ని ముద్దెట్టుకోడం అందంగానీ, ఎద్దులల్లే వున్నవాళ్లను ముద్దెట్టుకోడం ఏమిటీ? కుటుంబైమామయ్యగూడా కావుమ్మ రమ్మందని చెప్పాక కొట్టలేదు. తిట్టలేదు. ఎప్పుడన్నా ఓఅణా ఇచ్చేవాడు. పిచ్చాడు, కావుమ్మ రమ్మందన్నందుకు సంతోషించాడుగానీ, సూరమ్మత్తి రమ్మందని పాపయ్యకు చెబుతానని తెలీదు! మనుషులకు ఏమీ నిజం తెలీరాదు. తెలిస్తే సుఖంలేదు

బహిష్కారాలతో పనిగాదు

సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి కుటుంబరావుగారి సలహా

హిందూస్థానీసంగీతం అరికట్టబడినదనవెల్లువా? అరికట్టరాని వెల్లువా? ఎందు కరికట్టాలి, ఎందుకరికట్టరాదు? ఎట్లా అరికట్టటం?... ఇవి తేలా వలిసిన ప్రశ్నలు.

ఈపాయింట్లకు జెత్తెకు కుడిఎడంగా శ్రీ శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రిగారూ రాశారు. ఆయన పెట్టిన వొరవణ్ణనుపరించే నేనూ రాశాను.

వారన్నదానికీ నేనన్నదానికీ ఎక్కువ తేడా లేదంటున్నారు శ్రీ శాస్త్రిగారు. లేదు; వారు "అరికట్టబడినదనవెల్లువ" అంటే నేను "అరికట్టగూడని వెల్లువ" అనిగాని, "మీదికి రానిచ్చుకోవలిసిన వెల్లువ"అనిగాని అనలేదు.

"నిశ్శేయజ్ఞానంలో లేనిభేదం" శ్రీశాస్త్రిగారికీ నాకూ కర్తవ్యనిర్ణయంలో వచ్చిన మాటనిజమే. హిందూస్థానీ సంగీతాన్ని అరికట్టాలీ అనటమే కర్తవ్య నిర్ణయం కాదు. మనవాళ్లు హిందూస్థానీపాట ఎందుకు పాడరాదో నేను చెప్పాను. ఆకారణం నాబోటి హిందూస్థానీ సంగీత వ్యామోహపరుడికి తప్పతట్టదు. ఒక సంస్కారసూత్రంచేత అభిరుచులను భాసింప చెయ్యాలనే శాస్త్రిగారి కాకారణం తట్టదు.

శాస్త్రిగారి అభ్యంతరం ఏమిటీ?

మనవాళ్లు హిందూస్థానీసంగీతం పాడరాదన్నాను గాని, పాడకుండా చెయ్యటం ఎట్లాగో నాకూ తెలీదు. మనవాళ్లు హిందూస్థానీ సంగీతం తగినంతవింటే, అందులో ఉండేమాధుర్యం గ్రహిస్తే అదిపాడి పాడు చెయ్యాలనే కాంక్ష దూరమవుతుందని నా ఆశ. అయితే శ్రీ శాస్త్రిగారు ఈపద్ధతికి వొప్పుకోరు. మనవాళ్లు హిందూస్థానీ సంగీతాన్ని బహిష్కరించాలని వాదిస్తారు. అట్లా బహిష్కరిస్తేగాని తెలుగువాడికి 'నాది' అనేమమత్వం ఏర్పడదు. హిందూస్థానీ సంగీతం కాలక్రమాన మనదే అయిపోయే అవకాశం ఉండేపక్షాన శ్రీ శాస్త్రిగారి అభ్యంతరం ఏమిటీ? ఇంతల్లో అది మనదైపోతుందని కాదు. మన-పర అనేభేదం శ్రీ శాస్త్రిగారి రేసూత్రాలనుబట్టి నిర్ణయిస్తారో తెలుసుకోనేందుకే అడిగాను. ఒకప్పుడు హార్మోనియములు మనవికావు, ఫిడేర్లు మనవికావు, టాకీలు మనవికావు. అని మనమీదవచ్చిపడ్డరోజుల్లో మనం శ్రీ శాస్త్రిగారి తర్కం ప్రకారం బహిష్కరించవలిసే ఉండెను. కాని అదృష్టవశాత్తూ వాటినెవరూ బహిష్కరించలేదు. అవి మనమమత్వానికి ఆటంకాలు కాకుండాపోయినై.

ప్రచారం చెయ్యడంలో వారికున్న ఉత్సాహం

శ్రీ శాస్త్రిగారు హిందూస్థానీ సంగీతాన్ని అరికట్టాలంటే, నేను ఆగ్రహావిష్టుణ్ణికాలేదు. కావలసిన అవసరంలేదు. వారితో ఆంధ్రక్ష్వందగ్గిర పోటీచెయ్యగలవాళ్లు లేరనినే నెరుగుదును. ఏదన్నా ప్రచారం సాగించటంలో వారికున్న ఉత్సాహంకూడా మరొకరిలోలేదు. వారిదృక్పథంలో ఏదన్నా లోపం ఉన్నట్టుతోస్తే అదిచెప్పటం వారికే ఉపకారం అవుతుందేమోననే ఉద్దేశంతోనే వెనకటివ్యాసం రాశాను. కాని వారన్నది కాదన్నంతమాత్రానే నేను ఆగ్రహావిష్టుణ్ణయినట్టు వారు భావిస్తే, నాప్రయత్నం ఫలించలేదన్నమాట.

శాస్త్రిగారికి ఫాసిస్టుటెక్నిక్‌లో విశ్వాసం వుందా?

శ్రీ శాస్త్రిగారు హిందూస్థానీ సంగీతం అరికట్టాలనగానే నలుగురూ నాలుగుమూలల్నించీ అరికట్టాలిసిందేనని ఫెడీఫెడీ నాలుగు బాదులు బాదితే, ఒక ఉద్రేకపూరితమైన ప్రచారం బయల్దేరి హిందూస్థానీ సంగీతం వినేవాళ్లనూ పాడేవాళ్లనూ హేళనచేసి అవమానించటానికి తయారయే "మూక" ఒకటి తయారుకావటం అసాధ్యంకాదు. కానిదానివల్ల ఫలితం ఏమిటి? శ్రీ శాస్త్రిగారికిఇటువంటి ఫాసిస్టు టెక్నికులో విశ్వాసంఉందా? లేక ఈ విషయంగురించి నిజం తేల్చుకోవటానికి వారికి ఓపిక ఉందా?

వారాధోరణిలోనే ఉన్నారు

సంగీతశాస్త్రాలకూ, సంగీతంపాడే సంప్రదాయాలకూ తేడా గ్రహించకుండా శ్రీ శాస్త్రిగారు రాస్తున్నారని వెనకనే సూచించాను. కాని మళ్లీ ఇప్పుడు వారా ధోరణిలోనే ఉన్నారు. అరవలకూ మనకూ ఒకటే శాస్త్రం గనక మనకూ వాళ్లకూ పేచీలేదంటున్నారు. హిందూస్థానీ శాస్త్రమూ కర్నాటకశాస్త్రమూ ఒకటేననే విశ్వాసంతోనేగావారి ఆందోళన బయల్దేరదీసిందీ? శ్రీ శాస్త్రిగారి చెవినరాలు హిందూస్థానీ పాటవిని సహించలేకపోవటం నేనర్థంచేసుకోగలను. నా చెవిన రాలు అరవపాట భరించలేవు. వాళ్లు పాడిందే కర్నాటకం గనక ప్రస్తుతంలో నేను కర్నాటకం విని ఆనందించలేను. కర్నాటక శాస్త్రంతో నాకే పేచీలేదు. అందుకనే కర్నాటకాన్ని అరవలబారినుంచి ఉద్ధరించవలిసి ఉందన్నాను. మనవాళ్లందరూ, "అరవలు తెలుగుకృతులు బహిష్కరిస్తారుగా?" అని రంకెలు పెడుతున్న రోజుల్లోనే నేను ఈ మక్కరాశాను. శ్రీ శాస్త్రిగారు చూడలేదేమో.

ఒక 'కాంప్లెక్స్'

శ్రీ శాస్త్రిగారు ప్రచారంలో మంచి మోచేతి సత్తా కలవారయినప్పటికీ ఒక్క విషయంగమనించటంలేదు. ప్రచారంకేవలం negative గా ఉండి లాభంలేదు. ఇది నా అభిప్రాయంకాదు. ప్రచారంలో కొమ్ములు తిరిగినవాళ్ల అభిప్రాయం. హింసికి విరుద్ధంగా ప్రచారం చేసినప్పుడూ శాస్త్రిగారీ పొరపాటే చేశారు. కేవలమూ negative గా ఉండే ప్రచారం పనిచెయ్యదు. కర్నాటక సంగీతంలో తెలుగు సంప్రదాయం తీసుకురావటానికి శ్రీ శాస్త్రిగారే ప్రచారం సాగిస్తే అంతకంటె కావలసిందిలేదు. అంతేకాని ఆంధ్రాభిమానం పెంపుచేసుకోవటానికి బహిష్కారాలతో పనికాదు. పైనించి ఏదోవచ్చిపడుతున్నదనే భయం కేవలమూ ఒకcomplex అది నిర్మాణ కార్యక్రమంకాదు. కనీసం పెద్ద తెలుగు బస్తీలన్నిటిలోనూ సంగీత కళాశాలలుపెట్టి కర్నాటకం ప్రచారం చేస్తే, ఈ చచ్చు ఇమిటేషను హిందూస్థానీ సంగీతం దానంతట అదే అంతరిస్తుంది.

* * *

★ ఊళ్లో ముచ్చట్లు ★

మాఊళ్లో యీమధ్య నాటకంకంపెనీ ఏర్పాటుచేసి నాటకాలు ఆడడం ప్రారంభించారు. ఆంధ్రదేశంలో, నేను బాగా పరిశీలించి చూడగా, పూర్వం ఉన్నట్లుగా ఇప్పుడు నాటకంకంపెనీలు కన్పించడంలేదు. మనదేశంలో నాటకాలు వేయనాటుకుంటూ ఉండగానే ఎందుచేతనో ఎండిపోవడం ప్రారంభించాయి. సినిమావాళ్ల దృష్టిదోషం తగిలి ఎండిపోయినాయి అని కొందరు అంటారు. ఈవిధంగా నాటకాల విషయం లోఏదో సమాధానం చెప్పారు. సరే. కానిదేశం మొత్తంమీద ఏగ్రామంలో చూచినా, ఏపల్లెలమీద చూచినా, మొండిగా దండిగా పెరిగి ఉంటూ ఉండే బ్రహ్మజెముడుపొదలు ఎందుచేత నామరూపాలు లేకుండా ఎండిపోవాలి? దానికి ఒకక్రిమిదోషం తగిలి ఎండిపోయినదనీ, సర్కారువారే మందుజల్లి మాడ్చివేశారనీ ఏదోసమాధానం చెప్పుతారు. అదిమాత్రం ఎందుకు సంభవించాలి? వీటి కన్నింటికీ మూలకారణాలు ఎవడు చెప్పగలడు?

నాటకాలు ఎందుకు చచ్చిపోయినాయి అని నన్ను అడిగితే నేను ఒక్కటే సమాధానం చెప్తాను. వాటికి కాలంతీరిపోయిందిగనుక చచ్చిపోయినాయి. ఆయుర్దాయం లేనిదే అమృతం పోసినా అని బ్రతకవు. ఆ మాట ఖరారు. నాటకాలైనా అంతే, నాగజెముడుపైనా అంతే. బ్రహ్మపుట్టించినదే బ్రహ్మజముడు. అందుకని దాని యముడు దాన్ని వదలిపెడ్తాడా? నాటకాలువ్రాసినవాళ్లు కవిబ్రహ్మలేకావచ్చు. కవిబ్రహ్మలు సృష్టించిన నాటకాలుకూడా కాలయముడు వెంట ఉంటాడు. ఆమాటకు వస్తే యీనాగరికతా ప్రపంచంలో ప్రతిదీ బ్రహ్మజముడుపొదగానే ఉంది. సినిమాలుమాత్రం కావా? ఈ కొత్త బ్రహ్మజముడుపొదలో మెరిసే మిణుగురుపురుగులే సినిమాతారలు-అవి ఆకాశంనుంచి ఊడిపడిన నక్షత్రాలు కావు.

* * *

మాఊళ్లో నాటకసమాజానికి మాత్రం "వింతలూరు రసికవిలాస నాటకసమాజం" అని పేరుపెట్టి స్థాపించాము. నాటకాలద్వారా ప్రజలలో విజ్ఞానవిత్తనం విరివిగా వెదజల్లడమే మాసమాజంయొక్క ఉద్దేశం. నటీనటులుముఖాలు చూచేసరికి, ప్రజలహృదయంలో జ్ఞానబీజాలు బాగా నాటుకొని పెరిగి ఫలించడంకోసమే తగిన ఎరువుగా అనేకరంగుల ఫేసుపవుడర్లు సమృద్ధిగా యుద్ధానికిపూర్వమే చౌకగా డబ్బాలు డబ్బాలుగా తెప్పించాము. మానాటకంలో అంత పెద్దదికాకపోయినా, ఆబాలగోపాలం హాజరైనప్పుడు, గుబురుగా పెరిగిన ఆకుమడిలాగున జనం ఏకంగా సమరసభావంతో పణుసుకోకుండా కూర్చోవలసివచ్చేది. ఎలెక్ట్రిక్కు బింజామరాలు వింతలూరులో ఎక్కడినుంచి వస్తాయి? ఆట రక్తికట్టితే, ఎంతచెమటపోసినా ఎవ్వరూ లక్ష్యం చెయ్యడు. నవరసభరితమైన నాటకప్రదర్శనంవల్ల ప్రేక్షకులకు కలిగేవిజ్ఞాన వికాసదశలో శరీరమంతటా ఒకవిధమైన దళమరసం ద్రవించక తప్పదు. ఒక్కొక్క సీను లో ప్రేక్షకులకు దేహమంతా జలదరించిపోతుంది. అటువంటి దళభరితమైన నాటకప్రదర్శనాలు యీహాలులో జరుగుతూఉండడమే యీవింతలూరురసికవిలాస నాటకసమాజములో ఉన్న ప్రత్యేకవిశేషం. నాటకరంగస్థలంనుంచి విజ్ఞానబీజములు నటులు వెదజల్లుతూఉంటే, ప్రేక్షకక్షేత్రములు ఎంతబాగా తడిసి తపారుగా ఉంటే, అంత బాగా విజ్ఞానబీజములు నాటుకుంటాయనే మాయభిప్రాయం. అందుకనే మా రసికవిలాససమాజ మందిరాన్ని నిరసించడానికి వీలులేదు. దళరసభరితమైన నాటకాలు ప్రదర్శించే యీహాలుకు మంచిదళయెత్తుకుంటే దీనినిమించిన దింకొకటి ఆంధ్రదేశంలో ఉండదు. నభూతో నభవిష్యతి.

* * *

అయితే, సాటిలేని ఈనాటకసమాజానికి పోటీగా మాఊళ్లోకి టాకీఫిల్ములు చూపించే సినిమాకంపెనీవాళ్లువచ్చి రేకులపాకవేశారు. మొన్నరాత్రి మా నాటకంహాలులో సారంగధరనాటకం. టాకీపాకలో వరుసగా నెలరోజులనుంచీ గృహలక్ష్మి, ధర్మపత్ని, సుమంగళి, ఇల్లాలు చూపించి, ఇప్పుడు సువాసిని, ముత్తయిదువ, యింటి ఆవిడ, పెండ్లాం అనే కొత్తఫిల్ములు తెప్పించి చూపిస్తున్నారు. సాలుకుయిరు భోగములు రెండుపంటలూ అన్నట్లుగా, రోజుకు రెండు ఆటలు ఆడిస్తున్నారు. జన్మకొక శివరాత్రి అన్నట్లుగా, నెల కొకసారి మేము ఆడుతున్నాము. ఎద్దుబండి మాది - మోటారు బండి వాళ్లది. మోటారుబండీతో మోటబండీ పోటీకి నిలుస్తుందా?

* * *

ఇంతకూ చెప్పవచ్చిం దేమిటంటే, మా నాటకంకంపెనీకి పరబ్రహ్మంగారు మేనేజరు. ఆయనమీద మేనేజరు ఆయనభార్య సుందరమ్మ - ఆయనకు ఆవిడ ఎంత చెప్పితే అంత. "ఇవేళరాత్రి మననాటకసమాజంలో సారంగధర నాటకం. నీవుకూడా బాయలుదేరవే" అన్నాడు పరబ్రహ్మంగారు. మీనాటకంకంపెనీవాళ్లు ఎన్నిసార్లు ఆడినా సారంగధర నాటకంతప్ప ఇంకోటి లేదు. అన్నిసార్లు ఆడితే సారంగధరలో ఉండేసారం అంతా పోయి "సారంగధరా, నిస్సారం గదరా" అయింది. అయినా, సారంగధరునివేషం వేసే మన వీరయ్య నెరగనా ఏమిటి? తెల్లరంగు పూసుకొని రంగమీదికి వస్తే ప్రతివాడూ సారంగధరుడే. అయినా ఏమిటి ఆ నాటకంగొప్ప?

"నువ్వు గూడెక్కి రాజు మేడెక్కి" అన్నట్టుగా పావురాయి వెల్లి చిత్రాంగి మేడలో దూరడం, రాజుకొడుకు దాని